

రాజారావు ఇంటికి వచ్చేసరికి రాత్రి ఎనిమిది గంటలు కావస్తోంది. అతను రోజూ ఆఫీసు వదలగానే ఇంటికి రాడు ఏ స్నేహితుడి ఇంటికో వెళ్లి కారమ్సో, పేకాటో (డబ్బులు పెట్టి కాదు) ఆడి ఎనిమిది గంటల వేళకు ఇల్లు చేరుకుంటాడు.

అతను ఇంట్లో అడుగు పెట్టేసరికి వాలుకుర్చీలో పడుకుని రాజారావు భార్య రాజేశ్వరి ఏదో నవల చదువుకుంటున్నది. ముగ్గురు పిల్లలు ఏదో బొమ్మ గురించి తగాదా పడుతున్నారు.

"చదువుకున్నారా" అడిగాడు రాజారావు పిల్లల్ని.

"నీ కోసమే చూస్తున్నాం. మాకు అర్థంకాని పాఠాలు చెప్పాలి నువ్వు" అన్నారు అందులో ఇద్దరు — పెద్ద ఆడపిల్ల — రెండో వాడు.

"మీ అమ్మనడిగి చెప్పించుకోగూడదా ?" కోపంగా అడిగాడు రాజారావు లుంగీ కట్టుకుంటూ.

"అమ్మ చెప్పనన్నది" మూడో వాడు చెప్పాడు.

రాజేశ్వరి నవల చదవటం ఆపకపోయేసరికి రాజారావు పెద్దగా "ఏమండోయ్" అన్నాడు.

"ఏమిటా కేకలు ?" అన్నది రాజేశ్వరి విసుగ్గా మొహం పెట్టి.

"నేనొచ్చి అరగంటయ్యింది ?" అన్నాడు.

"అయితే ఏమంటారు ? కాళ్ళు కడుక్కుని రండి, భోజనం వడ్డిస్తాను" అన్నది మళ్లీ నవల చదువుతూ.

రాజారావుకు రాజేశ్వరి చేతిలో వున్న ఆ నవలను లాగి పారెయ్యాలనిపించింది. కాని అతనలా చెయ్యలేకపోయాడు. అతనికి తెలుసు భార్యకు నవల్లంటే ఎంత పిచ్చో. ఆమెకు నవలలు వుంటే ఏమీ అవసరం లేదు. ఒక్కోసారి భోజనం చేస్తూ కూడా నవల చదువుతుంది, బాగా ఇంటరెస్టింగ్‌గా వుంటే. నవలల కోసం ఆమె నెలకు పది రూపాయలు ఖర్చు పెడుతుంది పది రూపాయలు చెల్లిస్తే, ఏదో బుక్‌షాప్ వాళ్ళు రోజుకు రెండు నవలలు ఇచ్చి వెళతారు చదవటానికి...

భోజనాలయ్యేసరికి రాజారావుకు, తను ఆ రాత్రి రెండో ఆట సినిమాకు వెళ్ళాలనుకున్న విషయం గుర్తుకు వచ్చింది.

అతను మళ్లీ ప్యాంటు వేసుకుంటూ "నువ్వు ఎంతవరకు చదువుకున్నావ్ రాజేశ్వరి" అని అడిగాడు భార్యని.

"ఎందుకని?" అన్నది వంటిల్లు సర్ది వచ్చి మళ్లీ నవలను అందుకుంటూ...

"ఎందుకో చెబుతాను ముందు నువ్వు చెప్పు" అన్నాడు తను కుర్చీలో కూర్చుని.

"ఇంటర్ పాసయిన విషయం మీకు తెలియదా?" అని అడిగింది.

"ఇంటర్ చదివిన దానివి ముగ్గురు చిన్న పిల్లలకు చదువు చెప్పలేవా రాత్రి పూట ఒక గంటసేపు?" అని అడిగాడు.

"ఇందుకా మీరు అడిగింది? మీ ఉద్దేశ్యం అర్థమయ్యింది. నన్ను ఈ నవలలు చదవకుండా చెయ్యాలనేకదా మీ ఆలోచన. నేను మీకు ఎన్నోసార్లు చెప్పాను. పిల్లలకు ట్యూషన్ పెట్టించమని. బళ్ళో వీళకు చదువు చెప్పరు. ఇంటి దగ్గర వీళ్ళు చదవలేరు. అందుకే ట్యూషన్ పెట్టించమంటే మీరు నన్ను చదువు చెప్పమంటున్నారు. ఎందుకు? వీళ్ళ ముగ్గురికీ ట్యూషన్ పెట్టిస్తే మూడు పదులు ముప్పయ్ రూపాయలు ఖర్చవుతాయనేగా?" అన్నది.

"అవును రాజేశ్వరీ నువ్వన్నదిముమ్మాటికీ నిజం. మన ఆదాయాన్ననుసరించి మనం ఖర్చు పెట్టాలి. నాకొచ్చే జీతంలో కొంత నాన్నకు పంపుతున్నాను. కొంత పిల్లల కోసం బ్యాంకులో వేస్తున్నాను. మిగిలినది మన కోసం ఖర్చు పెడుతున్నాము. నువ్వు చదువు రానిదానివయితే నేను తప్పకుండా పిల్లలకు ట్యూషన్ పెట్టించేవాడినే. ఎందుకంటే వాళ్ళ భవిష్యత్తు ముఖ్యం కాబట్టి. కాని నువ్వు చదువుకున్న దానివి. ఆ లెక్కకొస్తే నేనూ చదువుకున్న వాడినే! అయితే నేను బయట తిరిగే మగవాడిని. వాళ్ళకు రోజూ ఒక టైముకు చదువుచెప్పే అవకాశం నాకు తక్కువ. అంతేకాదు. వాళ్ళకు నీ దగ్గరకంటే నా దగ్గర చనువు తక్కువ. అందువల రోజూ రాత్రిపూట ఒక గంట, లేకపోతే నీకు

తీరిక దొరికినప్పుడు నువ్వు చెప్పగలిగినంత వరకు పిల్లలకు చదువు చెప్పవచ్చు. ఇందుకు మనం ముప్పయి రూపాయలు ఖర్చు చెయ్యవలసిన అగత్యంలేదు. ఆ డబ్బుతో మనం ఇంకో అవసరం తీర్చుకోవచ్చు.''

మధ్యలోనే అందుకున్నది రాజేశ్వరి—

''ఆపండి మీ ఉపన్యాసం మీరివన్నీ దేనికు చెబుతున్నారో నాకు తెలుసు. నేను నెలనెలా పదిరూపాయలు ఈ నవలల కోసం ఖర్చుచేస్తున్నాననే కదూ.''

''కాదు రాజేశ్వరీ...ప్లీజ్. నన్నర్థం చేసుకో. నవలలు చదవొద్దని నేను అనటంలేదు. చదువుకో, కాని పిల్లలకు చదువు కూడా చెప్పు, ఓగంట. నవల చదవటం ఆపి ... కొంత టైము పిల్లల చదువుకోసం వినియోగించమని చెబుతున్నాను. నీ పిల్లలకు నువ్వు చదువు చెప్పుకోలేనప్పుడు ఇక నీ చదువుకు ప్రయోజనం ఏముంది ? ఒక దీపం మరికొన్నింటిని వెలిగించేదిగా వుండాలి... నువ్వే ఆలోచించుకో. మన పిల్లల భవిష్యత్తు కొంతవరకు మన చేతుల్లోనే వుంది...'' అని బయటకు వెళ్ళిపోయాడు.

ఆ తర్వాత వెంటనే నవల చదవలేక పోయింది రాజేశ్వరి తన వైపే చూస్తున్న ముగ్గురు పిల్లల్నీ చూసింది.

* * *

ఆ మరుసటిరోజు రాత్రి రాజారావు ఇంటికి వచ్చేసరికి ఎనిమిది గంటలు దాటింది. అయితే ఎప్పటిలా పిల్లలు తగాదా పడడటంలేదు. రాజేశ్వరి వాలుకుర్చీలో పడుకుని నవల చదవటంలేదు.

పిల్లల మధ్య కూర్చుని పాఠాలు చెబుతోంది.

భర్త అడుగుల చప్పుడు విని తలెత్తి చూసింది.

''థాంక్స్ రాజేశ్వరి! నీ మనసు మార్చుకున్నందుకు. నీలో ఇంత త్వరగా మార్పు వస్తుందనుకోలేదు'' అన్నాడు సంతోషంగా.

''మీరలా అనుకుని సంతోషపడుతున్నారేమో ... మీ మాటలతో నాలో మార్పు రాలేదు అసలు ఇప్పుడు నేను మీ భార్యని కాదు, ఈ పిల్లలకు తల్లిని కాదు. మీ పిల్లలకు ట్యూషన్ టీచర్ని...నీళ్ళ ట్యూషన్‌కి అయ్యే ముప్పయి రూపాయలూ మీరు నాకు ఇవ్వాలి.'' అన్నది రాజేశ్వరి మెరుస్తున్న కళ్ళతో గర్వంగా.



మన్నికకు ప్రసిద్ధిచెందినవి.
అశోకా పెన్స్ & బాల్ పెన్నులు
REGD. No. 143646
అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారుచేయబడుచున్నవి.
అశోకా పెన్ వర్క్సు, తెనాలి. (ఆంధ్ర)


డా॥ ప.వి.కె. రావు B. A.
వైద్యవిద్వాన్, విద్యావాచస్పతి, సెక్స్ స్పెషలిస్ట్.

వివాహము చాలించ చేయ
వలసిన అవసరం లేదు. హస్త
ప్రయోగం, నరముల బల
హీనత, శీఘ్ర స్ఖలనములకు
ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు
రావూస్ క్లినిక్,
బి. బి. రోడ్, తెనాలి.
ఫోన్ : 700 - 1010


"కర్కశంగా, గరుకుగా ఉండే
పళ్ళపొడులు మీ పళ్ళకు,
చిగుళ్ళకు
హానికలిగించవచ్చు..."

కోల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను,
చెడుశ్వాసను కూడా అరికట్టండి
పళ్ళను
కాపాడుకోండి.






కోల్గేట్ టూత్ పౌడర్ ఎంతో మెత్తగా ఉండే తెల్లని పౌడర్. అది అతి మృదువుగా మీ చిగుళ్ళను తోముతుంది. అంతేగాకుండా దానిలో ఉండే సున్నితమైన-మెరుగునిచ్చే పదార్థం మీ పళ్ళ మీది పాచిపొరలను తొలగిస్తుంది. మీ పళ్ళను శుభ్రపరచి తెల్లగా చేస్తుంది. కోల్గేట్‌లోని పుష్కలమైన నురుగునిచ్చే చర్య పళ్ళ సందులలోనికి చొచ్చుకుపోయి చెడు వాసనను దంతక్షయకారకములైన సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది.
మీ కుటుంబానికి కోల్గేట్ టూత్ పౌడర్‌తో అధునాతనమైన తీరులో దంతరక్షణ సమకూర్చండి. దానియొక్క చల్లని, పిప్పరమెంట్ రుచిని వారంతా మెచ్చుకుంటారు.

TP.G.30TL